:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (12.10.2020)

01. పల్లవి : ఆడెనే । కృష్ణుఁడాడెనే ।
పాడుచు ఆ గోపాలకులందఱు తన ।
వేడుక చూడఁగ వింతగ నగుచూ ॥
॥ ఆడెనే ॥

02. చరణం : తతకిట తకఝుం తధిమి ధిమిత యని ।
గతులు చౌల్లు లతులితముగ మెఱయా ॥
॥ ఆడెనే ॥

03. చరణం : అలరుచు చిఱు గజ్జెలు నూపురములు ।
ఘలు ఘలు ఘలు ఘలు ఘల్లని మ్రోయా ॥
॥ ఆడెనే ॥

04. చరణం : ధాణు ధణంధణు ధణీత యనుచు గీ ।
ర్వాణులు నభమున వరుసగఁ బొగడా ॥
॥ ఆడెనే ॥

05. చరణం : మణి భూషణములు మఱి మఱి కదలఁగ ।
ఘణ ఘణయని మొల ఘంటలు మొరయా ॥
॥ ఆడెనే ॥

06. చరణం : తారి తకిణ ఝం తకకిణ తకకిణ తకఝుం ।
తారి తకిటతక తాతై యనుచూ ॥
॥ ఆడెనే ॥

07. చరణం : వర తరిగొండ నివాసుఁడు వేంకట ।
గిరి నిలయుండగు కృష్ణుఁడు చెలఁగీ ॥
॥ ఆడెనే ॥

\- - -